"జ్ఞాపకం ఉన్నదా ఈ తియ్యని కాలిరేయి-"

రేడియోలో పాట కమ్మగా వినిపిస్తోన్నది

సమయం రాత్రికి దాదాపు తొమ్మిది మున్నావు. ఆదివారం. అప్పుడే సినిమా నించి వచ్చి పడుకున్నాడు సుందరం. సినిమాలో అదే పాట, రేడియోలోనూ అదె పాట? అతని మనస్సు అంతా కమ్మని ఊహలతో నిండిపోతున్నది.. రమాదేవి యింకా వంటింటినుంచి ఊడి పడలేదు,.... కామేశ్వరరావు మన్మధ బాణాలని పూవులుగా మార్చేసి విరజాజి తీవలుగా చేసేసి మగాళ్ళపై విసురుతున్నాడు,

గదిలోకి వచ్చి గొళ్ళెం పెట్టింది రమాదేవి.

"జ్ఞాపకం వున్నదా? ఆ తీయని తొలిరేయి,"

ఆమె నోటంట కూడా అదే పాట! అదే కమ్మదనం- ఎక్కడున్నది యీ కమ్మదనం? పాటలోనా? ట్యూన్‌లోనా? పాడేవాళ్ల గొంతులోనా? లేక మన మనస్సులోనా? అనుకున్నాడు సుందరం. అతనికి వీణయినా, తీగయినా, ఎక్కడున్నదీ రాగము? అనే పాట గుర్తు కొచ్చింది.

# యామినీ సరస్వతి
# జ్ఞాపకం ఉన్నదా!!





తాంబూలం అందించింది.

ఒక్క 'చిలక' అందు కుంటూ పాటలోని కమ్మదనాన్ని నెమరు వేసు కొంటున్నాడు సుందరం. అతనికేదో చప్పున గుర్తుకొచ్చింది, అతనిలోని జర్నలిస్ట్ మేల్కొన్నాడు. రసమయ భావనలు ఒక్కక్షణం పాటు పక్కకి పోయాయి.

"ఒక్క విషయం అడుగుతాను! మన పెళ్ళయి దాదాపు ఎనిమిదేళ్లయింది నీకు ఫస్ట్‌నైట్ జ్ఞాపకం ఉందా?"

ఆమె అలా కనులెత్తి చూసింది. తుమ్మెదను చూసి పద్మపత్రం కదిలి నట్టుగా కదిలాయి రెప్పలు., "మీకు గుర్తుందా?" ఆమె గొంతులో శృతి చేసిన వీణ గమనం పలికింది.

"ఆ ఆహా" తడబడ్డాడు సుందరం.

ఏ"ందుకు ఆ తడబాటు, మీకు గుర్తుందని నాకు తెలుసులెండి. అబ్బో అప్పుడే ఎన్ని రాత్రులు గడిచి పోయాయి, వారానికి ఏడు, నెలకి ముప్పై, సంవత్సరానికి మూడొందల అరవై అందులో ఓ అరవై పోయినా రాయితీగా, ఏడు సంవత్సరాల చిల్లర, దాదాపు రెండువేల చిల్లర రాత్రులు, గడిచిపోయాయి. మీకింకా ఆ తొలి రేయి గుర్తుందా? మళ్ళీ నన్ను అడుగు తున్నారు?" నిలదీసినట్టుగా అడిగింది రమాదేవి.

సుందరం ఆశ్చర్యంగా చూశాడు.


"నాకు బాగా గుర్తుంది సార్ మీరే మరిచిపోయి ఉంటారు. అవునా"

కొద్దిగా జారుకున్నాడు సుందరం. "అదికాదు రమా నాకో అయిడియా నచ్చింది. మా పత్రికవాళ్లు కొత్తకొత్త విషయాలు పరిశీలించి, పరిశోధించి కనుక్కొని రాయమంటూ వుంటారు కదా,ఎప్పుడు చూసినా యాక్సిడెంట్, సభలు, సమావేశాలు, బస్సు ప్రమాదాలు, దోపిళ్లు యివేనా వార్తలు, ఇది యిలాంటి వెరైటి సబ్జక్ట్ తీసుకుని నలుగురిని వెళ్ళి కలుసుకొని అడిగితే ఆ ఫీచర్ ఎలా వుంటుంది? బైది బై నా ఫ్యూచర్ ఎలా వుంటుంది. వెంటనే సీనియర్‌గా కాకున్నా సబ్ ఎడిటర్‌గా నన్ను ప్రమోట్ చేస్తారా లేదా?"

పెదాలు ఆడించింది. ఆమె బుర్రలో ఏదో తుళుక్కుమని మెరిసినట్టయింది. "ఉండండుండండి మీరుతొందర పడకండి. ఈ సబ్జక్ట్ మీద నేను రిపోర్టు తయారు చేస్తాను."

"ఏమిటీ"

"అవును మన యింటి ఓనర్ పరుశురామానాయుడు గార్ని, కౌన్సిల్ మెంబర్ పార్థసారధిగారిని, కౌన్సిలర్ చంద్రశేఖరాన్ని, లెక్చరర్ గణపతిని, ఐ. టి వో శివానందాన్ని, సబ్ ఇన్‌స్పెక్టర్ రెడ్డిని నేను యింటర్వ్యూ చేస్తాను. తొలిరోజు మరిచి పోయిన ప్రముఖుల శీర్షికగా ఒక మహిళల పత్రిక్కి పంపుతాను, వీళ్ళెవరికి ఖచ్చితంగా ఆ ఫస్ట్‌నైట్ గుర్తుండదు. ఆ తీపిస్మృతులూ వుండవు, అంతా మెకానికల్ లైఫ్, అది రాసి, అంచేతే యీనాడు ఆడవాళ్ళు కష్టపడుతున్నారు ధరలు పెరుగు తున్నాయి, విదేశాలు



క్షుద్రం పన్నుతున్నాయి. ఎలక్షన్స్‌లో ప్రతిపక్షాలు ఓడిపోతున్నాయి రైలు, బస్సు ప్రమాదాలు విరివిగా సంచరిస్తున్నాయి. తరచుగా పార్టీ మారేస్తున్నారు జనం. వర్షాలు సకాలంలో పడటం లేదు-ట అని రాసేస్తాను ఆఖరి వాక్యంగా."

గుర్రుగా చూశాడు సుందరం

ప్రశ్నార్థకం కనిపించింది రమాదేవి ముఖబింబంలో, చంద్రబింబంలో రాట్నం వడికే అవ్వలాగా.

"ఇది నా సబ్జక్ట్. నేను రాస్తాను. నేనూ మన వీధిలోనే ఉన్న ఆడవాళ్ళని ప్రశ్నిస్తాను. రిపోర్టుచేసి. మంచి ఆర్టికల్ తయారుచేస్తాను తప్పక మెగసేసే అవార్డు యిస్తారు. కనీసం మా ఎడిటరయినా ఎవార్డు యిస్తాడు. అయినా రమా ఒకటడగనా."

"అడగండి మీ బుద్ధి ఎక్కడికి పోతుంది?"

"ఏ బుద్ధి?"

జ్యోతి

"మగబుద్ధి. ఈర్ష్యతో పడిచచ్చే మగబుద్ధి."

"ఓస్. అంతేకదా. జర్నలిస్ట్ బుద్ధి అంటావేమో అనుకున్నాను. ధ్యాంక్యూ. నీవు వాళ్ళనెలా అడిగేస్తావు? వాళ్ళు మగళ్ళు. నీవు స్త్రీవి. కొంచెమయినా సిగ్గనిపించదా?"

"ఓ-మహామగవాళ్ళులెద్దురూ. అంతా మన స్ట్రీట్‌లోని వాళ్ళేకదా. నన్ను యిన్నేళ్ళనుంచిచూస్తున్నారు. ఆమాత్రం కనుక్కోలేరూ. పోన్లెండి ఆతర్కం ఎందుకూ. మీరేయింటర్వ్యూ చెయ్యండి ఎవార్డు కొట్టెయ్యండి. అవార్డు వస్తే మాత్రం నాకు చీరప్రజంట్ చెయ్యాలి తెలుసా?"

"అవస్యం అట్లాగే, ఇదిగో యిదీ ఆడబుద్ధి"-"

"పోన్లెండి. ఎంత కలిసి మెలసి తిరగినా ఆడ ఆడే. మగ మగే. సరే కానీండి. మీ యింటర్వ్యూ ఎప్పుడు? ఎక్కడ? ఎవరితో ప్రారంభిస్తారు.?

"ఎక్కడోనా? ఎప్పుడోనా? ఎవ్వరి లోనోనా? రెవల్యూషన్ షుడ్ స్టార్ట్ ఫ్రం హోం- అన్నారు. ముందు నిన్నే యింటర్వ్యూచేస్తాను?''

"హూతోస్మి- నన్నా- బాబ్బాబూ! నన్నడక్కండి! నాకు భలే సిగ్గు- మీ ప్రశ్నలు ఎలావుంటాయో! ఎంత బరి తెగిస్తారో- ఎవరినో అడగటం, అడగ మనటం వేరు- నన్నుమీరు ప్రశ్నిస్తే ఎలా చెబుతాను? ఎంతయినా భార్యని కదా! కాస్త సిగ్గుండాలి- కాస్త దాప రికం వుండాలి'' అంది సిగ్గుపడుతూ

తన ధాటీకి తనే కంగ్రాట్స్ చేసు కున్నాడు సుందరం

"రమా. కొంచెం సిగ్గు విడిచి జవాబు చెప్పు-"

"బావుంది- సిగ్గు వదిలెయ్యాలా? నా చేతకాదు బాబూ ఎవరికో చెప్పటం వేరు- మీకు చెప్పటంవేరు-"

"చూడండి రమాదేవిగారూ నేని ప్పుడు మీ భర్త సుందరం స్థాయిలో మిమ్మల్ని ప్రశ్నించటం లేదు. ఒక జర్నలిస్ట్. బాధ్యతగల జర్నలిస్ట్గా అడుగుతున్నాను ఆలోచించి జవాబు చెప్పండి?" అన్నాడు సీరియస్గా

అతని ముఖంలోకి సూటిగాచూసింది ఆ క్షణంలో ఆమెకి భర్త ముఖంలో జర్నలిస్ట్ లక్షణాలే కనిపించాయి.

''అడగండి'' అంది

ఇంటర్వ్యూ మొదలైంది.

o o o

మొట్టమొదటి సారిగా భార్యతో "ఇంటర్వ్యూ" పూర్తి కాగానే అతనికి "కోస్తా" జయించినంత ఆనందం కలి గింది. అదేఊపుతో తను ప్రశ్నలడగ దల్చుకున్న "మహిళ"ల లిస్టు రాసు కున్నాడు.


1 స్టెనోగ్రాఫర్ లలిత
2 టీచర్ విమల
3 కౌన్సిలర్ భార్య కుముదిని
4 చైర్మన్ భార్య కుముద్వతి
5 ఫాన్సీషాపు యజమాని శీను భార్య శ్రీచందన
6 సంగీతం ఫేం శ్రీవల్లి

పట్టిక తయారవగానే పెన్- పాడ్ మూసేసి భార్యకి థాంక్స్ చెప్పి పడు కున్నాడు.

o o o

"మీకు ఇబ్బంది లేకపోతే- అభ్యం తరం లేకపోతే కొన్ని ప్రశ్నలడుగు తాను" కాఫీకప్పు టీపాయ్ మీద పెట్టేసి అన్నాడు సుందరం

మెలికలు తిరిగిపోతూవుంది లలిత. ఆమెకి ఆ వీధిలో మంచి అందగత్తె అనే పేరుతో పాటు రసికురాలు అన్న బిరుదుకూడా వుంది సుందరం మనిషి చక్కగావుంటాడు జర్నలిస్ట్గా మంచి పేరుంది- అలాటి సుందరం వచ్చి "ఇంటర్వ్యూ" అంటే తను "పేపరు" కెక్కబోతున్నందుకు చాలా సంతో షించింది ఖూనీచేస్తే పేపరు కెక్కు తారు దోపిడీ చేస్తే- ఏదైనా గొప్ప పనిచేస్తే- ఘనకార్యం సాధిస్తే- అదేదీ లేకుండా- కొన్ని లక్షలమంది నాలుకల మీద తన పేరు నృత్యం.... ఓహ్. అద్భుతం అనుకుంది.



"అడగండి" అంది- నెమ్మదిగా అనుకుంది.

గొంతు సవరించుకున్నాడు సుందరం "మీకు ఏవైనా మధుర స్మృతులున్నాయా?"

ప్రశ్న కానట్టు చూసింది.

"అదే- మీ కాపురం- తొలిరేయి- ఫస్ట్ నైట్‌లో" సుందరం ముఖంలో రక్తం వెచ్చగా ప్రవహించింది

అంతకంటే రెట్టింపు వేగంతో ప్రవహించింది లలిత ముఖంలో- కొంచెం సిగ్గు-తడబాటు- "నాకు-నాకు ఫస్ట్‌నైట్ జరగలేదండి।'' అంది.

"ఊ-ఇదేంగొడవ?" అనుకున్నాడు "పోనీ ఎప్పుడో ఒకరోజు చేరువవుతారు కదా। అదే ఫస్ట్‌నైట్ అనుకుందాం।" తన మనసులోని మాట బయటపెట్టాడు

"ఊ' అంతేలెండి- ఎక్కడికెంత ప్రాప్తమో। అంతే।"

''ఆరోజయినా గుర్తుందా?"

"రోజు- అంటే వారమా? డేట్ విత్ మంత్ అండ్ ఇయర్- ఉందండి- డెబ్బయ్ ఆరు సెప్టెంబరు ఇరవై ఒకటో రెండో- గుర్తులేదండి. అదైనా ఎలా గుర్తుందంటే- ఇరవై అక్కినేని బర్త్ డే కదా। అప్పుడు- ఆయన అక్కినేని ఫాన్స్ అసోసియేషన్ సెక్రట్రీ- అంచేత గుర్తుంది-"

"ఖర్మ-" అనుకున్నాడు సుందరం. మీరు మొదటిసారి గదిలో-అదే ముత్తైదువలు ప్రవేశపెడితే-"

"ప్చ్- లేదండి- నేను డ్యూటీలో యిక్కడజాయినయ్యాను కదా। అంచేత మాకు మేమే సెలబ్రేట్ చేసుకున్నాం. వెంట మా అమ్మవచ్చింది. అంతే। ఆమె పూలజడ కడతానంది- నేనే వద్దన్నాను. కానీ తలంటుపోస్తే ఊఁ అని పోయించుకున్నాను. తెల్లచీరో- రోజ్ శారీయో తెచ్చిన గుర్తుంది-"

'దాన్ని భద్రంగా దాచుకున్నారా?'

"ఎందుకు?" తెల్లబోయింది "మధు పర్కాలు ఖరీదైనవితేరండి. ఆర్నెల్లకి చిరుగులు పడితే ప్లాస్టిక్ సామాన్లవాడికి వేశాను" అంది

ఇదే ప్రశ్నకి రమ యిచ్చిన జవాబు గుర్తొచ్చింది. "అవునండి! ఆ తెల్ల చీర యింకా భద్రంగా దాచుకున్నాను"

రమ ఎంత భావుకురాలు-

"ఇంకేదయినా అడగండి." అంది లలిత

"మీకు మళ్ళీఎప్పుడైనా కాలచక్రం వెనక్కి తిరిగి- ఆరోజు వస్తే యిపుడు ఎలా సెలబ్రేట్ చేసుకుంటారు?"

"నాకు జరగని విషయాలని ఊహించుకోవడం చేతకాదండి!" అంది పెదవి విరుస్తూ-

'ఒట్టిదేబ-' అనుకున్నాడు 'మీరు తొలిసారి ఆయన కౌగిలిలో ఎలా ఫీల య్యారు-'

"అంటే?"

"థ్రిల్-"

"ఒక విషయం మరిచిపోయాను సరే! మావారు నాకు మేనత్తకొడుకు అంచేత మాకు చిన్నప్పటి నుంచి "టచ్" వుంది. అంచేత తొలిసారి స్పర్శలో నాకే థ్రిల్లూ లేదు-"

"వస్తానండి" లేచాడు సుందరం.

"కూర్చోండి! ఇంకేం అడగరా?"

"ప్రశ్నల్లేవండి!"

"నాదోమాట రాసుకుంటారా?"

ఆ ప్రశ్నకి సుందరం ఆగి అదోలా చూశాడు. "చెప్పండి! రోజులు మారాలండి! ఆడవాళ్ళే మగాళ్ళని పెళ్ళి చేసుకోవాలి. మేమే తాళికట్టాలి. పోనీ గొలుసో, ఏదోఒకటి గుర్తుగా వేయాలి, మేమే గదిలో వుంటే మగాళ్ళే సిగ్గుపడుతూ పాలు పట్టుకుని రావాలి -ఎలా వుందండి నా సలహా-"

గుటకలు మింగేడు "కొత్తగా వుందండి!"

"దట్స కరెక్ట్- ఈ బూజుపట్టిన భావాలు పోవాలండీ! సమాజంలోమార్పు రావాలి. సాంఘిక చైతన్యం రావాలి. సైంటిస్టులు ఆలోచించి మగాళ్ళకే పురుళ్ళు వచ్చేట్టుగా బయోలాజికల్ ఛేంజెస్ తేవాలి"

చప్పున లేచి నుంచున్నాడు సుందరం- "వెళ్లొస్తాను"


"ఏమండోయ్- ఆఖరి వాఖ్యని హైలైట్ చేయండి"

అతను లలిత మాటలు వినిపించుకోలేదు

ం ం ం

---

టీచర్ : నువ్వు పెద్దయ్యాక ఏ ఉద్యోగం చేస్తావురా రాజూ?
రాజు : మా నాన్నగారి అడుగుజాడల్లోనే ప్రయాణంచేసి పోలీస్‌నవుతాను సార్
టీచర్ : అంటే మీనాన్న పోలీస్ అన్నమాట. అంతేనా?
రాజు : కాదు. దొంగ.



ఆరోజంతా సుందరం మరెక్కడికీ వెళ్ళలేదు. లలితతో జరిగిన యింటర్వ్యూ భార్యకి చెప్పేడు. రమాదేవి పడి పడి నవ్వింది.

మరో రోజు ఛేర్మన్ గారింటికి వెళ్లాడు అతను వెళ్ళిన సమయానికి ఆమె ఒక్కతే వుంది. ఆయన లేరు కౌన్సిల్ మీటింగ్‌కి వెళ్లేరు.

కుముద్వతి సుందరానికి కూల్ డ్రింక్ యిచ్చింది తాగేసి తనొచ్చిన విషయం చెప్పేడు. ఆమె ముఖం చిట్లించింది

'మీ పేరు కానీ-భర్త పేరు కానీ ఎక్కడా బయట పెట్టం. ఒక గృహిణిగా మీ సమాధానాలు ఎలా వుంటాయోనని వచ్చాను"

ఆమె యిబ్బందిగానే "సరే అడగండి." అంది

అతనడిగాడు

"ఆషోమ్మం బుగుళుశయో."

"తనని ఏడుతోందో- శపిస్తోందో మంత్రిస్తోందో అనుకున్నాడు సుందరం "అంటే ఏమిటండీ?" అని అడిగాడు

"రోజు గుర్తుందా అన్నారుగా ఏడు రోజులలో ఏదో ఒకరోజు-"

"హతోస్మి" అనుకున్నాడు "మీకు ఆ క్షణంలో ఎలాటి భావాలు మదిలో మెదిలాయి."

"ఇదిగో బాబూ అవి జరిగి ముప్పై ఏళ్ళయింది, ఇంకా ఎక్కడ గుర్తుంది వచ్చింది? పిల్లలై వాళ్ళకి పిల్లలై ఏదో కృష్ణా రామా అనుకుంటున్నాం అంతే"

"రామకృష్ణా అనుకోకూడదా తల్లి" అనుకున్నాడు అతను- చైర్మన్ గారి పేరు రామకృష్ణారావు.

"ఇహ యీవిడని ప్రశ్నించి లాభం లేదు" అనుకుని "వెళ్లొస్తానండీ!?" అని లేచాడు. నీవే అంతస్యం అన్నట్టుగా

చూసిందావిడ. కాంపౌండ్ గేట్ దాటగానే ఆతనికి తనమీద తనకే కోపం వచ్చింది.

అక్కడి నుంచి విమల గారింటికి వెళ్లేడు.

ఆమె అప్పుడే స్కూలునుంచి వచ్చింది ఇద్దరుసంతానం. మగపిల్లలు అయినా చిన్న పిల్లలు, పనిపిల్లని వేధిస్తారు. ఆమెకిది నరకం. భర్త మరో పుళ్లో స్కూళ్ల యిన్‌స్పెక్టరు. అక్కడో భార్యాపిల్లలున్నారతనికి, పైగా యిది మతాంతర వివాహం. తల్లిదండ్రుల్ని ఎదిరించి చేసుకుంది.

ఆమెకి గెస్టులంటే చిరాకు, విజిటర్స్ అంటే కోపం అయినా సుందరాన్ని రమాదేవి భర్తగా, జర్నలిస్ట్‌గా గౌరవించి ఆహ్వానించింది. "ఈ స్కూల్ వర్క్‌తో చచ్చిపోతున్నానండి. మాస్కూల్లో అన్ని సెక్షన్ లోనూ డెబ్భయేసి పిల్లలకి తక్కువలేరు. ఎలా చెప్పాలి చెప్పండి. టీచర్ స్టుడెంట్ రేషియో తక్కువవుతున్నప్పుడే బాగా చదువొచ్చేది. సిలబస్ పెంచారు, వర్క్ పెరిగిం", ఎన్ని కాంపోజిషన్‌లు, యూనిట్ టెస్టులు, స్లిప్ టెస్టులు, మళ్లీ పరీక్షలు దిద్దలేక చచ్చిపోతున్నాం. ఈ మార్కులు అక్కర్లేదుకదా పాసుకి, అంచేత పిల్లలకి శ్రద్ధలేదు మళ్లీ డిటెన్షన్స్ రావాలని మీర్రాయండి. మీర్రాస్తేనే జనానికి పడుతుంది. మేం రాస్తే టీచర్లకేం సుఖజీవులు, బోలెడన్ని సెలవులు, జీతాలు, పూర్వమయితే బతకలేక బడిపంతులు కానీ యిప్పుడలాకాదు బతికేందుకే పడిపంతులు అంటారు."

ఆమెధాటికి అదిరిపోయాడు సుందరం.

పనిపిల్ల కాఫీ తెచ్చింది. నోథాంక్స్ అన్నా విన్లేదు విమల. బలవంతంగా తాగేడు చిక్కకాఫీ.

"ఏమిటి విశేషాలు"

తనొచ్చిన పని చెప్పాడు

జాలిగా చూసింది "ఏదో ఆపత్రిక వాళ్లకి నాలుగు న్యూస్ ఐటెమ్స్ రాసుకునీ రెస్టు తీసుకోక ఏందుకొచ్చిన గొడవ?" అంది.

వివరించాడు, తన కాటికాల్ని

"పోన్లెండి అడగండి,"


మొదటి ప్రశ్న వేశాడు

పక్కున నవ్వింది విమల


"ఎందుకు నవ్వతారు?"

"మాకు ఫస్టదేనే తప్ప ఫస్ట్ సైట్ లేదండీ సర్! ఆయన ఇన్‌స్పెక్టరు కాక ముందు మా క్లాసు టీచర్, నాకు

## బాబోయ్ ఉక్క



నంగతేమిటంటే, సర్ ఐసక్ న్యూటన్ (సైంటిస్ట్) పార్లమెంట్ సభ్యుడుగా ఉన్నప్పుడు ఒకేఒక్క మాట మాట్లాడినట్లు రికార్డయింది. "కిటికీ తెరవండి" అన్న అభ్యర్థన అది.




పాఠాలు చెపుతూ ప్రేమ పాఠాలూ చెప్పారు. చదువుకునే రోజుల్లోనే 'ఓ రోజు-బహుశా ఆదివారమో-గుడ్‌ఫ్రైడేనో ఆయన నన్ను దగ్గరికి తీసుకున్నారు- ఆరోజు- ఆ తేదీ- ఆయనకే గుర్తు-ఎంచేత అంటే ఆయన డైరీ రాస్తారు....ఆయనేసంవత్సరానికోరోజు టుపే యాజ్ ది డే-నేడే ఆ నాడు అంటారు. అదయినా నా ఉద్దేశ్యంలో ఆయనకి శెలవు వచ్చిన రోజున అనేస్తారేమోనని అనుమానం."

ఆమె వివరణతో చాలా ప్రశ్నలకి తావు లేక పోయింది, అయినా అడిగేడు. "అది మీకు తీయని స్మృతిగా ఉందా?"

"నా ఖర్మ- నేను పధ్నాలుగేళ్ళ పిల్లని, ఏదో తప్పయింది. ప్రెగ్నెన్సీ వచ్చింది. మా వాళ్ళకి భయపడి సివిల్ మేరేజ్‌కి వప్పుకున్నాడు. ఎప్పుడూ నా దౌర్భాగ్యాన్ని తిట్టుకుంటాను. కానండోయ్- నలుగుర్లో మాది లవ్ మేరేజ్ అని గొప్పగా చెపుతాను. ఇది లోకం కదా! మేం తగాదా పడితే తీర్చేదు. పైగా నవ్వుతుంది?"

నిజమే అనుకున్నాడు సుందరం. 'ఇక వెళతారా?' అన్నట్టుగా చూసింది. సెలవు తీసుకున్నాడతను. అక్కడినుంచి కౌన్సిల్ మెంబర్ యింటికి వెళ్ళేడు. ఆయన సెషన్స్‌కి హైదరాబాద్ వెళ్ళేడు. కుముదినీదేవి ఇంటర్వ్యూ యిచ్చింది.

"మీ పత్రిక మా పార్టీని తిడుతుందేం! పైగా మా ఆయన్ని గురించి అవాకులూ చెవాకులూ రాస్తుందేమిటి? ఆయనేదో ఉద్యోగాలు యిప్పిస్తానని డబ్బు తీసుకున్నారని రాశారామధ్య, బాబూ! నువ్వయినా మీ ఎడిటర్‌కి రాయకూడదూ!?"

సుందరం నోట్లో వెలక్కాయ పడినట్లయింది.

"పోన్లే, నువ్వేం చేస్తావు. ఈ రోజుల్లో ఒకడిని తిడితేనే కానీ జనం పత్రికలు చదవరు, ఇంతకీ ఎందుకొచ్చావ్!"

చెప్పాడు. అది వినగానే ఆమె ముఖం మాడిపోయింది. గెటౌట్ అంది నీకు మరియాదా మంచీ తెలియదా, రమాదేవి మొగుడివని గౌరవమిస్తే యిదా నీ వ్యవహారం అంది.

చిత్తరం పోయాడ సుందరం.

'ఇలా ప్రశ్నించి మమ్మల్ని బ్లాక్ మెయిల్ చేద్దామనా ఉందు! పోలీసులకి ఫోన్ చేస్తా' అంది.

'సారీ మేడం!' లేచి నుంచుంటూ అన్నాడు. 'నే వెళుతున్నాను, నాకు దురుద్దేశాలు లేవు. మీ యిష్టం ఆ తర్వాత' చప్పున బయటికి వచ్చాడు

రమాదేవికి ఆ విషయం చెప్పగానే చెడామడా తిట్టింది. ఆమెని తమ మహిళా మండలిలో చేపు కలిస్తే కడిగేస్తానంది. కానీ సుందరం ఆమెని శాంతింప జేశాడు.

ఆ మరురోజు శ్రీవల్లి గారింటికి వెళ్లేడు. ఆ సమయానికి ఆమె వీణ సాధన చేస్తోంది. ఇతను వెళ్ళగానే ముక్తాయింపు వచ్చేంది. ఆమె ఓ క్షణం ఆగి "ప్రతిరోజూ భోంచేసినా ఏపూట కాపూట రుచిగా వున్నట్టు, సంసారంలో నిత్య నూతనానందం కనిపించినట్టు, వీణ చేత పట్టుకుంటే నాకు తన్మయత్వం వస్తుంది" అంది.

"మీరు వీణ తొలిసారి ముట్టుకున్న రోజు గుర్తుందా?"

"ఓ! అప్పుడు నాకు పదేళ్లు 1950 జనవరి 2? న. ఆ రోజు రిపబ్లిక్ డే కదా! ఆ రోజే మా నాన్నగారు నాకు వీణ పాఠం మొదలుపెట్టినారు. ఆయన వీణ సుబ్బారావుగారని సుప్రసిద్ధులు."

"మీరు తొలి కచేరీ ఎపుడు చేశారో గుర్తుందా?"

"బాగా గుర్తుంది. 1962 మే 25 న మా వూళ్ళో ఓ యింట్లో పెళ్ళయితే ఆ రోజు మా నాన్నగారిని అడిగి నా కచేరీ పెట్టించారు. నేను వాయించిన తొలి కీర్తన సామజ వరగమనా!"

"మీకు తొలి సన్మానం ఎపుడ-"

ఉత్సాహంగా అంది "1966 జనవరి 12. నిజానికి 11 న జరుగవలసింది. అప్పుడు లాల్ బహదూర్ శాస్త్రి పోయారు. అంచేత ఆ మరురోజు జరిగింది."

"మీ సంగీత జీవితానికీ—మీ జీవితానికీ రాజకీయాలతో ముడి వున్నట్టుందేం?" నవ్వుతూ అడిగాడు.

"అవునండీ, నా పెళ్ళి సరిగ్గా రేపనగా జవహర్ బాబు 19 4 మే 27 న పోయారు."

"ఏమండీ. ఓ విషయం అడగనా? మీ తొలిరేయి గుర్తుందా?" ఆ మాట అడగ్గానే ఆమె ముఖం ఎర్రబడింది. చురుగ్గా చూసింది. జవాబు చెప్పలేదు.

"ఏమైందయ్యారా?"

"లేదులెండి, ఆ రాత్రి మా ఆయన పూర్తిగా తాగొచ్చి సుబ్బరంగా నిద్రపోయారు రెండో రోజు పేకాడుతూ గదిలోకే రాలేదు. మూడో రోజు. "

"పోనీ-"

"నాకు యింత వరకూ తొలిరాత్రి అనేదే లేదు బాబూ"

నెవ్వెర పోయాడు. "యీవిడ ఎంత ఉత్సాహంగా వుంటుంది. సంగీతం లో నిధి. శిష్యులంటే అభిమానం,-వీణ అద్భుతంగా పలికిస్తుందని కీర్తి. ఈమె మనస్సులో ఎంత బడబాగ్ని. ప్రతి స్త్రీ మనస్సులో ఓ అగ్నిపర్వతం. అయినా వీళ్లు వేసవి వెన్నెలలు వెదజల్లుతారు. ఎంత ఉన్నతులు ఈ మాతృమూర్తులు. స్త్రీ జాతి కీకు జోహార్" అనుకున్నాడు.

అక్కడనుంచి సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

o o o o o

శ్రీ చందన యింట్లో మహిళా మండలి సమావేశం. ప్రసక్తాను ప్రసక్తంగా సుందరం ఇంటర్వ్యూ విషయం వచ్చింది.

అందరూ అతన్ని తిట్టి పోశారు.

"కల్చర్ లేదు బొత్తిగా'' అంది ఒకామె.

"ఏం ప్రశ్నలూ? ఏం భావాలు?" నిరసించిందొకావిడ.

"బుద్ధి చెప్పాలి" ఒకావిడ ప్రపోజ్ చేసింది

"అదిగో వస్తున్నాడు" అంది శ్రీ చందన

"అందరం చేతలతో - పొరకలతో దే శుద్ధి చేద్దాం."

సెక్రటరీ ప్రపోజల్ అంతా ఒప్పుకున్నారు

శ్రీచందన స్వాగతం పలికించే ముందుగానే, అంతా కర్టెన్ వెనుక ఉన్నారు. "రండి, రండి మీరేదో ఆర్టికల్ రాస్తోన్నారటకదా, దానికోసం

## నివాళులు—సందేశాలు

సత్సాహితీధారలని వర్షించిన విప్లవ ఘనాఘనం శ్రీశ్రీ గారికి అశేష ఆంధ్ర జనత సాహితీ హృదయ సందేశాలు, నివాళులు మమ్మల్ని ఓదార్చే ప్రయత్నంలో మాకు చేరాయి.

విడివిడిగా అందరికీ కృతజ్ఞలు తెలుపుకొనడం సాధ్యంకాదు గనుక ఇలా పత్రికా ముఖంగా - మమ్మల్నోదార్చ ప్రయత్నించి, భవిష్యత్కాలం గురించి ధైర్యాన్నిచ్చిన సహృదయులందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము.

—శ్రీమతి ఎస్ సరోజశ్రీశ్రీ
ఎస్ మంజుల, ఎస్ మంగళ, ఎస్ మాల. ఎస్. రమణ



ఇంటర్వ్యూ చేస్తున్నారట కదా, నన్ను అడిగేందుకు రాలేదేమిటా అనుకుంటున్నాను" నవ్వుతూ అంది

తన పని సులువవుతోందని అనుకున్నాడు.

"కూర్చోండి" అంది.

"థ్యాంక్స్" అన్నాడు ఏ ప్రశ్న ముందు వేయాలా అనుకుంటూ

"సరే, మీరు ప్రశ్నలు అడక్కముందు, నేనో ప్రశ్న వేస్తాను. మీ ఆవిడ తనే తన తొలిరేయి అనుభవం ఎలా చెప్పిందో వివరిస్తారా"

చప్పున రమాదేవి ప్రశ్నకి జవాబు చెప్పటం గుర్తొచ్చింది.

"రం, నాకు ఆ రోజు ఉదయం నుంచి గుండెల్లో ఏదో భయం, ఏదో తెలియని వింత అనుభవం, పొందబోయే అనుభూతి, గుండె లయ బద్ధకంగా ప్రేమ తాళం వాయిస్తోంది. శరీరంలో ధమనులు ద్వారా రాగామృతం ప్రవహిస్తోంది, రాత్రయింది. అయినా నా మనసు నాది, నా అనుభూతి నాది, పో, యిక చెప్పను," అంది.

"ఏం?" అడిగాడు సుందరం.

"అదంతే, స్త్రీ చచ్చేదాకా దాచుకునే రహస్యం" అంది రమ.

"ఏంటయ్యా జవాబు చెప్పవు—" శ్రీచందన మళ్ళీ అడిగింది.

"మా ఆవిడ చెప్పలేదండి."

"మీ ఆవిడే చెప్పకపోతే, ఇతర్లని అడగటానికి నీకు సిగ్గెయ్యటంలేదూ, సిగ్గులా బుద్ధిరాదు. సావిత్రి, దమయంతీ, కృష్ణా, శశీ, రండి"

బిలబిలమని వచ్చారు. చేతుల్లో బెత్తాలు— చాటలు — సుందరం శరీరంపై అవి నాట్యం చేస్తున్నాయ్.

"వద్దు, వద్దు, ఆగండి, అయ్యో అమ్మో," కేకలు పెడుతూ లేవటానికి ప్రయత్నిస్తున్నాడు సుందరం. అయినా దెబ్బలు తప్పటం లేదు.

o o o

"ఏమిటండీ ఆ కేకలు" కుదుపుతోంది రమాదేవి.

సుందరం చప్పున కళ్ళు తెరిచాడు. పరిశీలనగా తానెక్కడున్నదీ చూసుకున్నాడు, జవాబు చెప్పలేదు.

"ఏమిటి? కొట్టకండి, సారీ అండీ, వదిలెయ్యండీ, ఇంకెప్పుడూ రాను, ప్రశ్నించను అంటున్నారేమిటి?"

"ఛ నేనలా అన్నానా, నువ్వేదో కలగని వుంటావు పద. టైమెంత అయిందా, పాలబూత్‌కి వెళ్ళొస్తాను. కాఫీపెట్టు, ఫస్ట్ బస్‌కి వెళ్ళాలి.... కాలేజీ ఓపెనింగ్ వుంది ఆ పూట." మంచం మీదినుంచి లేచి వెళ్ళాడు సుందరం. కలలో అయినా తనకి జరిగిన అవమానం చెప్పుకోవటం అతనికిష్టంలేదు, అతనా వ్యాసం రాయటం మానేశాడు అప్పుడే, ఆ క్షణాన్నే. ★